నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

20 గురువారం, జూన్ 2024 పేజీలు: 08


## అప్పుల బాధతో చేనేత కార్మికుడు ఆత్మహత్య



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ : అప్పుల బాధతో చేనేత కార్మికుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కున్న విషాదకర ఘటన కురబలకోట మండలంలో బుధవారం వెలుగు చూసింది. ముదివేడు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి కథనం మేరకు .. మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లె మారుతి నగర్లో కాపురం ఉంటున్న చేనేత కార్మికుడు రామిశెట్టి రమేష్ బాబు(50), మగ్గాలు నడుపుతు న్నాడు. వాటి నిర్వహణకు చేసిన సుమారు ఆరు లక్షల అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తిచెందాడు. ఇంటి నుంచి రాత్రి వెళ్లి కురబలకోట మండలం, అంగళ్ళు సమీపంలోని మల్లయ్య కొండ వద్ద చెట్టుకు ఉరి వేసుకుని బలవన్మరణం చెందాడు. సమాచారం అందుకున్న ముదివేడు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి మృతదేహాన్ని పరిశీలించి పంచిన అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతునికి రమాదేవి, సుశీల ఇద్దరు భార్యలు ఉన్నారు. వీరికి నలుగురు పిల్లలు ఉన్నారు. రమాదేవి ఫిర్యాదుతో ముదివేడు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అధికారంలోకి వచ్చే.. అసంతృప్తి యేల..

టిడిపి నాయకుల ప్రసన్నంలో అధికారులు

తమ ఇబ్బందులను గుర్తుచేసుకుంటున్న పసుపు సేన,,,

అదే అధికారులు కొనసాగుతారేమోనని గుబులు

వైసీపీకి అనుకూలమైన వారే ఉన్నారంటూ ఆవేదన

అధికారం వచ్చిన సంతృప్తి రావడం లేదంటూ పలువురు అసంతృప్తి,,,

వైసిపి దోస్తీ అధికారులను సాగనంపాలంటూ డిమాండ్




అన్నమయ్యజిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:164 సీట్లతో టిడిపి ఆధ్వర్యం లోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్త లు ఉత్సాహం కనిపించడం లేదు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వంలో అధికారుల వలన నాయకుల వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న పసుపు కేడర్ కైతే ఫలి తాల రోజుకి ఇచ్చినా ఇప్పటికీ అదే వైసిపి ప్రభుత్వం లో పనిచేసిన అధికారు లు తమ తమ ప్రాంతాలలో కొనసాగుతూ ఉండడం పై తీవ్ర అసంతృప్తి వ్య క్తం చేస్తున్నారు. గతంలో తమను అయినదానికి కాని దానికి అనేక ఇబ్బం దులు పెట్టారని, వైసిపి వారు చెప్పినట్లు నడుచుకొని తమకు ప్రత్యక్ష నరకం చూపించారని, ముఖ్యంగా పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖలో పనిచేసిన చాలా మంది ఉద్యోగస్తులు టిడిపి కార్యకర్తలు అంటేనే ఒక విధమైన భావంతో తమ ను ఇబ్బందులకు గురి చేశారని, ప్రస్తుతం ప్రభుత్వం మారినా అదే అధికా రులు కొనసాగుతుండడంతో తాము కార్యాలయాలకు వెళ్లాలన్న మదన పడే పరిస్థితి ఉందని పలువురు టిడిపి శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే టిడిపి గెలిచిన తర్వాత అనేకమంది తమ స్వార్ధ ప్రయోజనాల కోసం తిరిగి టిడిపి నాయకులను ప్రసన్నం చేసుకునేందుకు వారి వెంట పడుతున్నారని, మరి కార్యకర్తలను నాయకులు ఇబ్బందులు పెట్టిన వారికి టిడిపి అగ్ర నాయ కులు భరోసా ఇస్తే మాత్రం కార్యకర్తలను తీవ్రంగా మోసం చేసిన వారవు తారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు అనేకమంది టీడీపీ కార్యకర్తలపై భారీగా కేసులు నమోదు చేశారని, సంబంధం లేని కేసులలో ఇరికించి కుటుంబాలను ఇబ్బందులకు గురి చేశారని కావున టిడిపి అగ్ర నాయకులకు కూడా వైసీపీతో అంటకాగిన అధికారులపై , నాయకులపై ప్రత్యేక దృష్టి సారించి కార్యకర్తలకు మనోధైర్యాన్ని అందించేలా ముందుకు కదలాలని పలువురు హితవు పలుకుతున్నారు.

### ఎమ్మెల్యేల ప్రసన్నంలో అధికారులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిన్నటి వరకు ఉన్న వైసీపీ ప్రభుత్వం పోయి ఎన్డీఏ ఉమ్మడి ప్రభుత్వం రావడంతో గతంలో పనిచేసిన అధికారులు తమ స్థానాలకు డోకా లేకుండా చూసుకునేందుకు టిడిపి అగ్ర నాయకులను, ఎమ్మె ల్యేలను ప్రసన్నం చేసుకునేందుకు బొకేలతో వారి ముందర వాలిపోతున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలకు చుక్కలు చూపించిన కొందరు అధికారులు ఈ లిస్టులో ఉండడంతో టిడిపి కార్యకర్తలు లోవలోపల రగిలిపోతున్నారు. అలాగే అధికారం వచ్చి రెండు వారాలు గడుస్తున్నా ఇప్ప టికీ అదే అధికారులు కొనసాగుతుండడం పై కూడా పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యేలను అగ్ర నాయకులను ప్రశ్నించేందుకు సిద్ధమయ్యారు. 4లో

## వ్యవసాయాభివృద్ధిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

వ్యవసాయ,పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాలపై రైతులకు వివరించాలి

జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి మేజర్‌న్యూస్ : జిల్లాలో వ్యవసాయాభివృద్ధిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు వ్యవ సాయ అనుబంధ శాఖలైన హార్టికల్చర్, సిరికల్చర్, పశుసం వర్ధకశాఖ, ఫిషరీస్, మార్కెటింగ్, కో-ఆపరేటివ్, ఏపీఎంఐపీ శాఖల గురించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందించే ఎరువులు, విత్తనాలు, వ్యవ సాయ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈసారి జిల్లాలో 65,300 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేసే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఇందులో వేరుశనగ 43 వేల హెక్టార్లు, వరి 10, వేల హెక్టార్లు, హార్స్ గ్రామ్ 4200 హెక్టార్లు, కంది 29 00 హెక్టార్లు, సాగు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. వేరుశనగకు సంబంధించి ఇప్పటివరకు 53 వేల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని విత్తన పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎరువులకు సంబంధించి 48,500 మెట్రిక్ టన్నులు జిల్లాకు కేటాయించడం జరిగిందని ఇందులో 2500 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయ డం జరిగిందని మిగిలినవి ఆర్బికేల ద్వారా త్వరితగతిన రైతులకు ఇవ్వాల న్నారు. గత ఏడాది జిల్లాలో 5 వేల కోట్ల రూపాయల పంట రుణాలు రైతులకు ఇవ్వడం జరిగిందని ఈసారి కూడా అర్హులైన రైతులందరికీ పంట రుణాలు మంజూరు చేసి రైతులకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. అన్నమయ్య జిల్లాలో చాలావరకు పాడి రైతులు ఉన్నారని పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. 4లో

## మడువంక పై హై లెవెల్ కాజువే నిర్మించాలి

### వర్షాకాలంలో వాహనదారులు అగచాట్లు



రాజుపాళెం,మేజర్ న్యూస్: మడువంకకు వర్షాకాలంలో అధిక వరద నీరు వచ్చినప్పుడు వంకను దాటి వెళ్లాలంటే అర్కకటవేముల ప్రజలు అగచాట్లు పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా సమస్య ఇలానే ఉంది. అధిక వర్షాలు కురిసినప్పుడు ప్రస్తుతం ఉన్న లో లెవెల్ కాజువేపై వర్షపు నీరు ప్రవహించడం వల్ల వాహనదారు లు ప్రజలకు ఇబ్బందిగా మారుతోంది. ప్రతినిత్యం పొట్టిపాడు మీదుగా ప్రొద్దు టూరు పట్టణానికి ఈ రహదారి వెంట వాహనాల రాకపోకలు ఎక్కు వగా ఉంటాయి. వర్షాకాలంలో ఈ ఇబ్బందులు తొలగిపో వాలంటే మడ వంకపై హై లెవెల్ కాజు నిర్మించాలని సంబంధిత రహదారులు భవనాల శాఖ అధికారులకు తెలిపిన మోక్షం కలగడం లేదు. ఈ రహదారిలో ఎప్పుడో వేసిన తారు రోడ్డు దర్శనమిస్తుంది. మరమ త్తులతోనే సరిపెడుతున్నారు ఇప్పటికీ అక్కడక్కడ రోడ్డు వెంబడి గుంతలు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారులకు పంట పొలాలకు వెళ్లే రైతులకు కూడా కష్టతరంగా ఉంది. మడు వంక పై హై లెవెల్ కాజు వే నిర్మించి పూర్తిస్థాయిలో ప్రొద్దుటూరు పట్టణం వరకు తారు రోడ్డు వేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఇదే సమస్య రాజుపాళెం- వెంగళాయపల్లె గ్రామాల మధ్య ఉన్న మడువంక పై లో లెవెల్ కాజు వే తో వర్షాకాలంలో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు అయితే ఈ ప్రాంతంలోని రహదారిని రెండు వరుసల రహదారిగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదన ఉండడంతో మడువంక పై హై లెవెల్ కాజు వే నిర్మాణం కూడా అందులో భాగంగా ఉంటుంది. అయితే ఇక్కడ కూడా ఎన్నో ఏళ్లుగా హై లెవెల్ కాజు వే నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితం అయింది

# రామనపల్లిలో ఘనంగా ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి జన్మదిన వేడుక



చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని రామనపల్లి గ్రామం లో బుధవారం చెన్నూరు టీడీపీ క్లస్టర్ ఇంచార్జి తాడిగొట్ల వెంకట సుబ్బారెడ్డి (బుజ్జన్న )ఆధ్వర్యంలో రామనపల్లి టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువ నాయకుడు పుత్తా సాయి నరసింహ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా వారు పుత్తా సాయి నరసింహ రెడ్డికి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రామనపల్లి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత పుత్తా చైతన్య రెడ్డి జరుపుకుంటున్న తొలి పుట్టిన రోజును మండలం వ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేక్‌లు కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.

# ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు పంపిణీ

### హెచ్ఎం సి బాబు రెడ్డి



తొండూరు మేజర్ న్యూస్ సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు యూనిఫాం మధ్యాహ్న భోజనం సౌకర్యాలు అందు బాటులో ఉన్నాయని హెచ్ఎం సి బాబు రెడ్డి తెలిపారు. బుధవారం తొండూరు మండల పరిధిలోని అగదూరు హైస్కూల్లో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న పాఠ్యపుస్తకాలను ఉపాధ్యాయులు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోని విద్యార్థులు చదువుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం కె రామ్మోహన్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా కేంద్రాలలో ఎరువుల పంపిణీ

### మండల వ్యవసాయ అధికారి ఎస్ మధుసూదన్ రెడ్డి



తొండూరు మేజర్ న్యూస్ తొండూరు మండలం తొండూరు గ్రామం నందు రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ఎస్ మధుసూదన్ రెడ్డి తెలియజేశారు రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు కావలసిన ఎరువుల రకాలు 14.35.14 40 టన్నులు 28.28.0 26 టన్నులు 20.20. 013 15 టన్నులు యూరియా 44 టన్నులు రైతు భరోసా కేంద్రాల్లో నిల్వలు ఉన్నాయని ఎరువులు కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రాలకు తమ ఆధార్ కార్డును తీసుకొని వచ్చి ఎరువులను కొనుక్కోవచ్చని తెలియజేశారు. యూరియా ధర 266.50 పైసలు 28 .28 .0 ధర 1700 14 .35. 14 ధర 1700 20. 20. 0. 13 1250 రూపాయలు అలాగే డిఏపి 1331 చొప్పున ధరలు ఉన్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలుచేయాలి



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజనము అమలు చేయాలని పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితముగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు పంపిణీ చేయా లని ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా సెక్రటరీ చెప్పలి రాజారావు కోరడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు అమలు చేసినట్లయితే అడ్మిషన్లతో పాటు ఉత్తీర్ణత శాతం కూడా పెరుగుతుంది ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులందరూ పేదలే అన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యనభ్యసించేందుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తే విద్యార్థుల సంఖ్య కూడా కళాశాలలో పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు

# విత్తనశుద్ధిని విధిగా పాటించాలి

### వ్యవసాయ అధికారి రాజేంద్ర ప్రసాద్



వేంపల్లె మేజర్ న్యూస్: వేరుశనగ పంట సాగుకు ముందు రైతులు విధిగా విత్తనశుద్ధిని పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రాజేంద్ర ప్రసాద్ సూచించారు. బుధవారం స్థానిక వ్యవసాయ కేంద్రం నందు సిబ్బంది, రైతులకు విత్తనశుద్ధి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంటకు విత్తనాల ద్వారా మరియు నేల ద్వారా ఆశించే తెగుళ్ల నుండి సంరక్షించడానికి, పంట తొలి దశలో ఆశించే రసం పీల్చు పురుగులను నివారించడానికి వివిధ రకాల శిలీంధ్రనాశినులతో, కీటకశినులతో, జీవసంబంధమైన రసాయనాలతో విత్తన శుద్ధి చేయాలన్నారు. అలాగే అధిక ఆదాయం కోసం వేరుశనగ పంటలో మిశ్రమ పంటగా 7 వరుసలు వేరుశనగ, 1 వరుస కంది వేసుకుంటే ప్రధాన పంటతో పాటు మిశ్రమ పంటలో కూడా అధిక లాభాలు సాధించవచ్చన్నారు. అంతేకాకుండా వేరుశనగ విత్తనశుద్ధి విత్తుటకు 10 నిమిషాల ముందు విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# వెలుగు పాఠశాలలో వరల్డ్ సికెల్ సెల్ డే



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువు మిట్ట వద్ద గల వెలుగు సంస్థ నందు మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ దీన్ దయాల్ డిసేబిల్డ్ రెహబిలిటేషన్ స్కీం (డీడీఆర్ఎస్) నేషనల్ ట్రస్ట్ వారి ఆదేశాల మేరకు బుధవారం "వరల్డ్ సికెల్ సెల్ డే" కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనాకుమారి విచ్చేశారు. మొదటగా వెలుగు సిబ్బంది ఎం.స్వీటీ మాట్లాడుతూ "వరల్డ్ సికెల్ సెల్ డే"ను జూన్ 19వ తేదీన జరుపుకుంటున్నామనీ, సికిల్ సెల్ వ్యాధి అనేది సాధారణంగా వారసత్వంగా వచ్చే రక్త రుగ్మతల సమూహం అత్యంత సాధారణ రకాన్ని సికిల్ సెల్ అనీమియా అంటారని, ఇది ఎర్ర రక్త కణాలలో కనిపించే లోపం వలన కొడవలి లాంటి ఆకృతికి దారి తీస్తుందని, సికిల్‌సెల్ వ్యాధిలో సమస్యలు సాధారణంగా 5 నుండి 6నెలల వయస్సులో ప్రారంభ మవుతాయని, అనేక ఆరోగ్య సమస్యలు అభివృద్ధి చెందుతాయని, రక్తహీనత, చేతులు కాళ్లలో వాపు, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు పెద్దయ్యాక దీర్ఘకాల నొప్పి వస్తాయని, సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తుల సంరక్షణలో టీకా యాంటీబయాటిక్స్, అధిక ద్రవం తీసుకోవడం, ఫోలిక్ యాసిడ్ సప్లిమెం టేషన్ వలన నివారణ ఉండవచ్చని, తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ లీనా కుమారి మాట్లాడుతూ ఈ సికెల్‌సెల్ వ్యాధిని ముందుగా కనుగొనడానికి అవసరమైన రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇలాంటి రుగ్మతల నుండి మనల్ని మనం కాపాడుకోవటానికి ఎప్పటికప్పుడు రక్తపరీక్షలు సరైన ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్లమో కోర్సునకు దరఖాస్తుల ఆహ్వానము

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ లి" విజయవాడ 9వ బ్యాచ్ "డిప్లమో ఇన్ కోఆపరేటివ్ మేనేజ్ మేంట్ , కంప్యూటర్ అప్లికేషన్" కోర్సు 2024 సం" నకు నోటిఫికేషన్ జారీ చేసిందని ప్రొద్దుటూరు సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ జి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం నందలి సహకార శిక్షణా కేంద్రం ద్వారా ఈ సహకార డిప్లమో నిర్వహించబడునని తెలిపారు. కోర్సు వ్యవధి 6 నెలలని అన్నారు. వైయస్ఆర్, అన్నమయ్య, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నందలి అన్ని రకముల సహకార సంఘములందు, సహకార బ్యాంకులలో పని చేస్తున్న అభ్యర్థులకు కనీస విద్యార్హత 10 వ తరగతిగా, ఇతరులకు ఇంటర్ మీడియట్ విద్యార్హత గా నిర్దేశించబడిందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసికొను అభ్యర్థులు 01.07.2024 నాటికి 18 నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగి వుండాలన్నారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతలు, సంఘ తీర్మానం, సర్వీసు సర్టిఫికెట్, రూ. 6900, కోర్సు ఫీజు "ఆం.ప్ర. రాష్ట్ర సహకార యూనియన్" విజయవాడ" పేరు మీద యస్.బి. అకౌంట్ నెం: 070510100030345 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిగడప బ్రాంచీ, విజయవాడనకు ఆన్ లైన్‌లో మాత్రమే జమ చేయవలెనని తెలిపారు. పూర్తి, డోర్.నెంబర్ :24/178 న్యూసాయి బాబా ఆలయం, శ్రీ సాయి సద్గురు నగర్, రమేశ్వరం ప్రొద్దుటూరు వైస్సార్ డిస్టిక్, 516360 నకు 01.07.2024 వ తేదిలోపుగా అందచేయవలేనని, ఇతర వివరములకు మొబైల్ నెంబర్లు: 9440002147 , 9398866200బి 9573616794, 9959848424 లకు సంప్రదించవచ్చునని ప్రిన్సిపల్. జి.శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ తెలియచేశారు. కోర్సు నందు సీట్ల సంఖ్య కేవలం 40 కనుక ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులు త్వరగా అందచేయవలెనని తెలియచేశారు. 02.07.2024 తేది నుండి కోర్సు తరగతులు ప్రారంభిస్తారని అన్నారు.

# నేడు మదనపల్లెలో ప్రత్యేక విద్యుత్ అదాలత్

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ,విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక,మదనపల్లె ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్, మదనపల్లె ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.యుగంధర్ తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 11.30 గంటలు నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మదనపల్లె పట్టణం,సి.టి.యం రోడ్డు,డివిజన్ ఆఫీస్ కాంపౌండ్ నందు ప్రత్యేక విద్యుత్ అదాలత్ జరుగుతుందని తెలిపారు. రిటైర్డ్ జడ్జి,విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక అధ్యక్షులు,ఇంచార్జ్ ఆర్థిక సభ్యులు శ్రీనివాస ఆంజనేయ మూర్తి, కె.రామమోహన్ రావు,సాంకేతిక సభ్యులు యస్.ఎల్.అంజనీ కుమార్, స్వతంత్ర సభ్యులు జి.ఈశ్వరమ్మ పర్యవేక్షణలో మదనపల్లె డివిజన్ పరిధిలోని బి.కొత్తకోట, పి.టి.యం. మొలకలచెరువు, తంబళ్లపల్లి, పెద్దమండ్యం, కురబలకోట, నిమ్మనపల్లి, మదనపల్లెరూరల్, మదనపల్లె అర్బన్, రామసముద్రం మండలాలకు సంబంధించిన ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించబడు న్నారు. ఆంధ్ర ప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన అధికారులు సిబ్బంది ఈ అదాలత్‌కు హాజరవుతున్నారని వెల్లడించారు. కావున విద్యుత్ వినియోగదారులు పరిష్కారం కాని సమస్యలు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

# సికిల్ సెల్ అనీమియా వ్యాధి నిర్మూలనే లక్ష్యం

### సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ : సరస్వతి



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ సికిల్ సెల్ అనిమియా వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి తెలిపారు బుధవారం చింత కొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సుగాలిబిడికి నందు అవగాహనా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్యుపరమైన కారణాల వల్ల మనుషుల్లో ఈ వ్యాధి సంభవించే అవకాశాలు ఉన్నాయని, ఈ వ్యాధికార ణంగా మనుషుల్లో రక్తకణాలు కొడవలి ఆకారంలో ఉండి శరీరానికి కావలసిన ఆక్సిజన్‌ను అందించలేని స్థితిలో ఉంటాయి అన్నారు. ఫలితంగా రక్తహీనత ఏర్పడి అలసటగా ఉండటం శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉండటం జరుగుతుందని తెలిపారు. తరచుగా అంటువ్యాధుల బారిన పడటం ఈ వ్యాధి లక్షణాలని పేర్కొన్నారు. అనంతరం వైద్యాధికారులు డాక్టర్ రాఘ వేంద్ర, డాక్టర్ సునీత, మాట్లాడుతూ ప్రజలు తక్కువ ఖర్చుతో, స్థానికం గాను ఆయాకాలాలల్లో పండే పండ్లు కూరగాయలతో కూడిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది అన్నారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి సుకుమారన్, ఆరోగ్య పర్య వేక్షకులు, ఆరోగ్య సిబ్బంది జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు

# వర్ధమాన రాజకీయాల్లో రాహుల్ గాంధీ ఓ సంచలనం

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్.కే.బాషా కితాబు



మదనపల్లె,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వర్ధమాన రాజకీయా ల్లో ఓ సంచలనమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్.కే. బాషా కితాబు నిచ్చారు. బుధవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మదనపల్లి పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కే. బాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు రావడానికి రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కొద్దిరోజులు ఏఐసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించి, అనంతరం ఆ బాధ్యతలను సీనియర్లకు అప్పగించి పార్టీని పటిష్టం చేసే పనిలో పడ్డారన్నారు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర దేశ ప్రజలలో చైతన్యం తీసుకువచ్చిందన్నారు. అయితే తృటిలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయి నప్పటికీ, బిజెపి వెన్నుల్లో వణుకు పుట్టించిందన్నారు. 2029లో భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలి

## సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం



మదనపల్లె,మేజర్ న్యూస్ : గ్రామ,వార్డుల్లో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు.బుధవారం పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు రెవెన్యూ విలేజ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి వారికి ప్రజాసమస్యలపై దిశా నిర్దేశం చేశారు.వార్డులో తాగునీటి సమస్యపైన సకాలంలో స్పందిస్తు ప్రజలకు నీరు అందించే విధంగా చుడాలన్నారు. ప్రతి ఒక్కరూ వార్డుల్లో ఉదయం సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారం చేసేవిధంగా పర్యటిం చాలని దిశా నిర్దేశం చేశారు. సిబ్బంది ఇప్పటికైనా తమ వ్యవహార శైలిని మార్చు కొని విధినిర్వహణలో బాధ్యతయుతంగా వ్యవహరించాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, వాటిని పరిష్కరించినప్పుడే ప్రభుత్వ శాఖల పై వారికి నమ్మకం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ఐటీటీటీఆర్ ఇంటర్న్‌షిప్‌కు మిట్స్ విద్యార్థుల ఎంపిక




కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదన పల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న ఎం.దీక్ష బి.శ్రావ్య నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్,(ఎన్ఐటీటీటీఆర్) చెన్నై ఇంటెర్న్‌షిప్‌లో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్న్‌షిప్ సమయంలో విద్యార్థులు వెబ్ అప్లికేషన్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్‌లో పనిచేస్తారని ఆయన అన్నారు. ఈ విద్యార్థులు 45 రోజులపాటు ఈ ఇంటర్న్‌షిప్‌లో పాల్గొంటారన్నారు. ఎంపికయిన విద్యార్థులను కళాశాల కరస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధి పతి డాక్టర్ కల్పన అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

# పాదయాత్ర నాగరాజుకు ఎన్.డి.ఏ కూటమి నాయకుల సంఘీభావం



మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త పాదయాత్ర నాగరాజుగా పేరుగాంచిన మదనపల్లికు చెందిన నాగరాజు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తిరుమలకు మొక్కు తీర్చుకోవడానికి కాలినడకన బయలు దేరారు. ఏపీలో అరాచక ప్రభుత్వం పోయి కూటమి ప్రభు త్వం అధికారంలోకి వస్తే,అలాగే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే తిరుమలకు కాలి నడకన వస్తానని ఆయన మొక్కు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో జూన్4వ తేదీన వెలువడిన ఎన్నికల ఫలితాల్లో కూటమి అఖండ విజయం సాధించడం,జూన్ 12వ తేదీన నాలుగోసారి ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడంతో ఆయన తన మొక్కును చెల్లించు కోవడానికి బయలుదేరాడు. ఇందులో భాగంగా సిటిఎం ఆంజనేయ స్వామి దేవాలయంలో కూటమి నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుండి తిరుమలకు కాలినడకన ఆయన బయలుదేరిన సందర్భంగా ఆయనకు ఎన్.డి.ఏ కూటమి నాయకులు అభినందిస్తూ సంఘీభావాన్ని తెలియజేశారు. కొంతదూరం ఆయనతో కలిసి నడిచారు. తిరుమలకు పాదయాత్ర చేపట్టిన నాగరాజుకు అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,జనసేన రాయల సీమ రీజనల్ కో-ఆర్డినేటర్ దారం అనిత,తెలుగుదేశం పార్టీ,రాష్ట్ర బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు,అన్నమయ్య జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ ఆయూబ్ బాషా,ప్రభాకర్,శాలివాహన పార్ల మెంట్ అధ్యక్షులు సూరి,రజక సంఘం అధ్యక్షులు గోపాల్,జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్,దయ్యాల శీనా, జీవరత్నం,అలం వలి శుభాకాంక్షలు తెలిపారు.

# కన్నులపండుగలా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## – సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో సంబరాలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఇండియా కూటమి పార్టీలైన సీపీఐ మురళి, సిపిఎం శ్రీనివాసులు, ఏఐటియుసి నాయకులు సాంబశివలతో కలసి తమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ అహింసా పరమోధర్మహః అంటూ శాంతి సహనాన్ని ప్రపంచాని కిచ్చిన స్ఫూర్తి ప్రదాత మహాత్మా గాంధీలోని గుణాన్ని,స్వాతంత్ర్య భారతమాత ముద్దుబిడ్డగా దేశ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేసిన జవహర్‌లాల్ నెహ్రూ వారసత్వాన్ని,ఉక్కు మహిళగా దేశంలో అనేక సంస్కరణలకు, సాహసోపేత నిర్ణయాలకు నాంది పలికిన సమసమాజ మానవతామూర్తి ఇందిరాగాంధీ పోరాట పటిమను, ఆధునిక భారతావని నవనిర్మాత, టెక్నాలజీ, అభివృద్ధి, ప్రగతిశీల మార్గదర్శి రాజీవ్ గాంధీ విజ్ఞానాన్ని వీటన్నింటినీ కల గలిపిన నవ భారత ముద్దుబిడ్డ రాహుల్ గాంధీ అన్నారు. దేశకీర్తి కిరీటాన్ని అవనిలో నిలపగల ధీశాలి అని కొనియాడారు. దేశ ఐక్యత,లౌకికవాద ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షకుడు,140 కోట్ల భావితరాల మార్గదర్శి,దేశం కోసం సర్వస్వం త్యాగం చేస్తున్న ఆదర్శ నేత రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు.అతని గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనన్నారు.రాజ్యాంగాన్ని రూపుమాపుతామని ప్రగల్బాలు పలికిన బీజేపీ పెద్దలు ఈ ఎన్నికల తర్వాత అదే రాజ్యాంగాన్ని కళ్లకు హత్తుకొని, భగవద్గీతతో సమానమని చెబుతున్నారంటే అది రాహుల్ గాంధీ భయం వారిని వెంటాడుతోందని గుర్తు చేశారు.వారిలో ఆ మార్పుకు రాహుల్ గాంధీనే కారణమని కొనియాడారు. సిపిఐ నాయకులు మురళి మాట్లాడుతూ దేశంలో బీజేపీని ప్రజలు నమ్మలేదని దురదృష్టవశాత్తు మళ్లీ అధికారంలోకి వచ్చినా ఎక్కువ కాలం అధికారంలో కొనసాగే అవకాశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మురళి, సిపిఎం శ్రీనివాసులు, ఏఐటీయూసీ సాంబశివ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె.బాషా,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మీనాకుమారి, నిమ్మనపల్లి మండల అధ్యక్షులు పి.ముబారక్ ఖాన్, గుర్రంకొండ మండల అధ్యక్షులు సమీరుద్దీన్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు రవీంద్ర,ఎస్టీ సెల్ సోమశేఖర్, మదనపల్లి కాంగ్రెస్ కమిటీ సభ్యులు మహబూబ్ పీర్, అర్బాస్, ఈశ్వరమ్మ, మస్తాన్, ఖాసీంవల్లి, పాలేటి, సోను, బక్షు, నాగరాజు, వెంకటరమణ పాల్గొన్నారు.

# మందుబాబుల వీరంగం



బద్వేలు మేజర్ న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో అధిక శాతం ప్లాట్లు వేసి అలాగే వదిలేశారు ఈ ప్లాట్లలో ఉదయం నుంచి రాత్రి వరకు మందుబాబులు విచ్చలవిడిగా మందు సేవిస్తూ ఉంటారు ఈ ప్లాట్లకు సమీపంలో సంచరిస్తున్న స్థానికులపై మందుబాబుల వీరంగం రోజురోజుకు అధికమవుతుంది ఇలాంటి ఇబ్బందికరమైన ప్రదేశాలలో పోలీసుల పర్యవేక్షణ పూర్తిగా కొరబడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కాగా మంగళవారం సాయంత్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎంఎస్ కళ్యాణమండపం సమీపంలోని ప్లాట్ లలో తాగుబోతుల వీరంగం తారాస్థాయికి చేరుకుంది.మద్యం సేవిస్తున్న మందు బాబులపై మరో కొంతమంది ద్విచక్ర వాహనంపై వచ్చిబీరు సీసాలతో దాడి పాల్పడ్డారు. ఈ సంఘటనలో ఓ వ్యక్తికి తల పగిలి తీవ్ర గాయాలయ్యాయి. రక్త గాయాలైన బాధితున్ని 108 సహాయంతో ప్రభుత్వ ఆసు పత్రికి వైద్యం కోసం స్థానికులు తరలించారు. అయితే మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్లాట్లు వ్యవసాయ పొలాలలో మందు బాబులు ఆచూకీపై పోలీసుల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి స్థానికులకు రక్షణ కల్పించా లని ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

## అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



ఖాజీపేట మేజర్ న్యూస్ నియోజకవర్గ అభివృద్ధిపై ఆయా శాఖల అధికారులు త్వరిత గతిన ప్రణాళికలు ప్రణాళికలు సిద్ధం చేయాలని మైదు కూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు బుధవారం రోజున ఆయన తొలిసారిగా మైదుకూరులో పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధి కారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా తాను పాటు పడేందుకు సిద్ధంగా ఉన్నానని అందుకు ఆ శాఖ అధికారులు కూడా అంతే వేగముతో తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కోరారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు అనుసంధానించే దారులు దెబ్బతిన్న గ్రామీణ రోడ్లు మరమ్మతులు రహదారుల ఆధునీకరణపై తీసుకోవాల్సిన చర్ల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామ వార్డు మున్సిపాలిటీలలో గల ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు రానున్న ఐదేళ్లలో మైదుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలన్నదే తన లక్ష్య మన్నారు ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# పుత్తాను కలసిన మండల నాయకులు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ కమలాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ పుత్తా. నరసిం హారెడ్డిని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజక వర్గం లోని దాదిరెడ్డిపల్లి గ్రామంలో ఆయన స్వగృహంలో బుధవారం కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి సన్మానించడం జరిగింది. శాసనసభ ఎన్నికల్లో కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నుండి ఎమ్మెల్యేగా పుత్తా. చెతన్య రెడ్డి గెలిచిన శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండల నాయకులు మాట్లాడుతూ గతంలో వైసీపీ హయాంలో కమలాపురం నియోజక వర్గం ప్రజలు సమస్యలతో సతమతమయ్యారని వాటికి అనుగుణంగా వైసిపికి తగిన బుద్ధి చెప్పి నియోజకవర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి బ్రహ్మ రథం పట్టి అమూల్య మైన ఓటు వేసి పుత్తా. చైతన్యరెడ్డిని గెలిపించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ముఖ్యంగా చైతన్య రెడ్డి అధికారంలో నియోజకవర్గ ప్రజలు ఎటువంటి సమస్యలు లేకుండా సస్యశ్యామలంగా ఉంటారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కొమర వెంకటనరసయ్య, మోదుగుల నరసింహులు, రఘురాంరెడ్డి, మామిళ్ళ శ్రీహరి, వెంకట రమణ, బోగా శంకరయ్య, కిషోర్, ప్రసాద్, సామ నారాయణ పాల్గొన్నారు.

# అంబేద్కర్ శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి : ధ్వజారెడ్డి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాని రహదారి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద గత రాత్రి శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం దారుణమని రైల్వే కోడూరు వైసీపీ సీనియర్ నాయ కులు రామిరెడ్డి ధ్వజరెడ్డి అన్నారు. బుధవారం ధ్వంస మైన శిలాఫలకాన్ని సమన్వత సంబంధిత వైసిపి కార్యకర్తల తో వారు పరిశీలించారు. ఈ సందర్భంగా దోషులు ఎంతటి వారైనా వదిలి పెట్టే ప్రసక్తే ఉండకూడదని వారిపై కఠిన శిక్షలు విధించాలని వారు డిమాండ్ చేశారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ శిలా ఫలకాన్ని ధ్వంసం చేయడం పట్ల శాంతియుతంగా నిరసన తెలియజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో రమణ, కౌరెడ్డి సిద్దయ్య, పురుషోత్తం, సురేష్ మాజీ జడ్పిటిసి మారెళ్ళ రాజేశ్వరి బియ్యాల రమణ సుధాకర్ మైనార్టీ నాయకులు మజీబ్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# నోరూరిస్తున్న ఈత పండ్లు

పులివెందుల మేజర్ న్యూస్ ఈత పనులను చూస్తే ప్రతి ఒక్కరికి నోరూరిస్తుంది. సహజ సిద్ధంగానే అవి ప్రతి ఏటా వేసవిలో వస్తాయి. సమయము సందర్భము రావడంతో అవి మార్కెట్లో దర్శనమిస్తున్నాయి. నిజం చెప్పాలంటే మధ్య మర్యాద ప్రేమతో అనుకరింపులు ఆహ్లాదకరమైన వాతావరణం, కలుషితం లేని ప్రకృతి నుండి వచ్చే గాలి ఎలా ఉంటాయో,, ప్రకృతి ఒడిలో పండ్లు కూడా రంగా ఉంటాయి. వేసవికాలంలో వచ్చే ప్రకృతి ప్రసాదించిన ఈత పండ్లు ఒకటి. మందులు లేకుండానే సహజ సిద్ధంగా ప్రతి ఏటా ఇవి వేసవి లో కాపు కాస్తుంటాయి. ఎండాకాలంలో మాత్రమే లభిస్తాయి. ఈత పండ్లు తినడం వల్ల ఉపయోగాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈత పండ్లను ఎల్లో బెర్రీస్ అని కూడా పిలుస్తారు వీటిని చిన్నారులు మొదలుకొని పెద్దల వరకు తినవచ్చు. అంతేకాకుండా ఈత పండ్లలో ఉండే గ్లూకోస్, సుక్రోస్, ఫక్రోస్ వంటి విటమిన్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిని ప్రతిరోజు ఉదయం పూట తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని డాక్టర్లు చెబుతున్నారు. ముఖ్యంగా క్యాన్సర్ రాకుండా చేస్తాయి. ఈత పండ్లలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. దీనివల్ల రక్త వృద్ధి జరుగుతుంది శరీరంలో రోగ నిరోధక శక్తి పెరగడానికి ఈత పండ్లు ఎంతో ఉపయోగపడతాయని డాక్టర్లు తెలిపారు. సాధారణంగా ఈత చెట్లు వంకలు వాగులు తదితర ప్రాంతాల్లో దర్శనమిస్తాయి. ఈత చెట్ల నుండి కల్లును తీస్తారు. వీటిపై తెగులు కూడా వారి జీవనం సాగిస్తారు. ఈత కల్లు శరీరం చల్లబడేందుకు ఉపయోగపడుతుంది. ఈత ఆకులు కూడా ఎంతో ఉపయోగాలను అందిస్తాయి. ఈతాకుల నుంచి చాపలు, మరిన్ని గృహూపకర వస్తువులను తయారు చేసేందుకు ఎంతో



ఉపయోగపడతాయి. ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో చాలావరకు ఈత సంపద అంతరించిపోయింది. ఈత పండ్లను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకొని వ్యాపారం సాగిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. వీటి ధర కూడా అందరికీ అందుబాటులోనే ఉంటుంది. ఎంతో ఉపయోగపడే ఈత పండ్లు కాస్త వగరు తీపి కలిసి ఉంటాయి. వీటి సంపద సాగు ద్వారా కూడా చేపట్టవచ్చని యువత యువసాయ అధికారులు చెబుతున్నారు. ఆ దిశగా అంతరించిన ఈత సంపదను మళ్ళీ పునర్దర్శనమిచ్చేందుకు దర్శనం ఇచ్చేందుకు కృషి చేద్దాం.

## డ్రైనేజీ కాలవల్లో చెత్త తొలగింపు



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ మండల పరిధిలోని 16 డివిజన్లో రామచంద్ర కాలనీ యందు కొంతకాలంగా డ్రైనేజీలు పూడిక నిండిపోవడంతో స్థానిక టిడిపి నాయకులు జోగినేని రామ చంద్రయ్య, జోగినేని చంద్ర కుమార్ డ్రైనేజీ కాలువలు పూడికలు తొలగించారు.రోడ్లకు ఇరువైపులా కంప చెట్లను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలా పురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల్లో డ్రైనేజీ విద్యుత్ మరమ్మత్తులు చేయించడం జరిగిందని తెలిపారు రానున్న రోజుల్లో రామచంద్రయ్య కాలనీకి మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

## సికిల్‌సెల్ అనిమియా నిర్మూలనపై ర్యాలీ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్దశెట్టిపల్లె హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ను బుధవారం జిల్లా టాస్క్ ఫోర్స్ టీం డాక్టర్ శశిభూషన్ రెడ్డి డి పిఎంఓ ఆధ్వ ర్యంలో రమేష్‌రెడ్డి యస్ ఓ అరుణకుమారి డీపీహెచ్ యన్ఓ నారాయణ డిపిఓ హరినాథ్ ఏయస్ఓ సభ్యుల టీం సందర్శించి ఆరోగ్య కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరును పరిశీలించి ఆరోగ్య అంగన్వాడీ సిబ్బందితో గర్భ వతుల బాలింతల వివరాలు తెలుసుకుని వారితో మాట్లాడి హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి గర్భవతులు బాలింతలు కౌమర బాలికలు రక్త హీనతకు గురికాకుండా ఉండాలి అని హైరిస్క్ గర్భవతులు ఆరోగ్య సిబ్బంది సూచనలు సలహాలు పాటించాలని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ఉపయోగించు కోవాలని కోరారు. రికార్డులను పరిశీలన చేసి సలహా సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీని వాస్ సూపర్ వైజర్స్ బి ఏ వరప్రసాద్ చంద్ర కళ అంగన్వాడీ సూపర్ వైజర్ ఈశ్వరి ఆరోగ్య సిబ్బంది సుజాత అంజలి గౌతమీ దివ్యలక్ష్మి సంధ్య నరసింహ శ్రీనివాస్ ఆశా కార్యకర్తలు వరలక్ష్మి లక్ష్మిదేవి రాధిక పుష్ప అంగన్వాడీ టీచర్స్ అజరాభి గీత పాల్గొన్నారు.

## కెజిబివి స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

అట్లూరు, మేజర్ న్యూస్ : అట్లూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను బుధవారం డీఈవో అనురాధ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిఇఓ అనురాధ పాఠశాలలోని రికార్డులను తరగతి గదులను పరిశీలించి, పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించినందుకు ప్రిన్సిపల్ సింధూరి, ఉపాధ్యాయులను అభినందించారు.అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు స్టూడెంట్స్ కిట్టు , బ్యాగులు అందించారు డిఈఓ వెంట అట్లూరు మండల ఎంఈఓ విలియం రాజు , సిఆర్పి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్బంగా అన్నదానం



చెన్నూరు మేజర్ న్యూస్ : టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పుత్తా నరసింహా రెడ్డి తనయుడు, కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని చెన్నూరు మండలంలోని కొక్కరాయపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు సి.వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో కొక్కరాయపల్లి, శివాలపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 400 మందికి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గంగమ్మ గుడిలో పుత్తా కుటుంబం, ఎమ్మెల్యే పేరు మీద వాసుదేవా రెడ్డి ప్రత్యేక పూజ నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ధానాలలో కల్లా అన్నదానం గొప్పదన్నారు. కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పుట్టినరోజున అన్నదానం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. అన్నదానం చేయడంలో ఉన్న తృప్తి మరెందులోనూ ఉండదని తమ అభిమాన నాయకుడు పుత్తా నరసింహా రెడ్డి, ఎమ్మెల్యే చైతన్య రెడ్డి ఆ దేవుడి ఆశీస్సులతో ఎల్లప్పుడు ఆయురారోగ్యా లతో ఉండాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ గంగమ్మ సన్నిధిలో అన్నదానం చేయడం తమకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు లక్ష్మీకర్ రెడ్డి, పర్వత రెడ్డి,సూర్య నారాయణ యాదవ్,యస్.సి సెల్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి సి.రాంప్రసాద్, కార్యకర్తలు వి.వెంకట శివయ్య, ఎల్.రవి,చిన్న రెడ్డయ్య, వి.నారాయణ, ఏ.పుల్లయ్య, వి.రాముడు, ఎస్.చంటి పాల్గొన్నారు.

## గ్రామాలలో ఎమ్మెల్యే చైతన్య రెడ్డి పుట్టినరోజు వేడుకలు

వల్లూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని దిగువపల్లి గ్రామంలో కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ చేశారు, దిగువపల్లి టిడిపి నాయకుడు సుధా మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరాధ్య దైవం ప్రజా నాయకుడు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అని అన్నారు, ఆయన పుట్టినరోజు సందర్భంగా గ్రామాల్లో పండగ లాగా చేశామన్నారు, ఆయనకు ఆ దేవుని ఆశీస్సులు ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుధా రమణ రెడ్డి, యెర్రమరెడ్డి శివారెడ్డి, కందుల శివా రెడ్డి,యెర్రగుండు ఓబులరెడ్డి, కంచెర్ల శివా రెడ్డి, కంభం గంగిరెడ్డి , కంచెర్ల శివ శంకర్ రెడ్డి,కంభం శివానంద రెడ్డి,సింగం ఓబుల్ రెడ్డి, కందుల శివకిషోర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బి. మద్దెన, కె.మహేశ్వర్ రెడ్డి, దాసరి పుల్లయ్య, దాసరి సుబ్బారాయుడు, తోస్ల ప్రసాద్, కన్య లక్ష్మయ్య, కన్య సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు..

## నంద్యాల వరదరాజుల రెడ్డికి వినతి పత్రం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ అసెంబ్లీ సమావేశాల్లో నియోజక వర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించుకొని రావాలని ప్రొద్దుటూరు నియోజవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఈ సంద ర్భంగా గంజికుంట నాగరాజు మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా పొద్దు టూరు జిల్లా ఆసుపత్రికి మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయించాలని, కుందు పెన్నా అనుసంధాన వరద కాలువ పూర్తి చేయించి శాశ్వత తాగునీటిని అం దించాలని, మూతపడిన పాల కేంద్రాన్ని తెరిపించి ఉద్యోగ యువతకు ఉపాధి కల్పించి పాడి పరిశ్రమ రైతంగానే ఆదుకోవాలని, పొద్దుటూరు మున్సిపాలిటీని నగర కార్పొరేషన్‌గా మార్పించి వాణిజ్య వ్యాపారులకు అండ గా ఉండాలని, డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేసి వర్షపు నీరు రోడ్లమీద నిలబడకుండా మురికి కాలువల ఆధునికరణ చేపట్టాలని, నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో అర్హత సాధించేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయించాలని, ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి సాధారణ రైతాంగాని అన్ని రకాలుగా ఆదుకోవాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజ రెడ్డి గారు తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరించే విధంగా ముందుకు వస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు, సభ్యులు కౌశిక్, ఆదినారాయణ మహబూబ్ బాషా పాల్గొన్నారు

## భూకబ్జాలకు ప్రభుత్వ భూమి ఫుల్ ... అంబేడ్కర్ భవనానికి ప్రభుత్వ భూమి నిల్



పీలేరు మేజర్ న్యూస్ పీలేరు మాలమహానాడు కార్యాలయంలో బుధవారం మాలమహానాడు రాయల సీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ పీలేరు మండలంలో భూ బకాసురులకు కబ్జా చేయుటకు ప్రభుత్వ భూమి ఫుల్ అంబేద్కర్ భవనానికి ప్రభుత్వ భూమి నిల్ అని ఆవేదన చెందారు ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ తిరుపతి రోడ్డు గుడరేవుపల్లి పంచాయతీ సర్వే నెంబర్ 769మరియు 200/3లో గల ప్రభుత్వ భూములను తమదైన శైలిలో భూ బకాసురులు కబ్జాలకు పాల్పడిన నోరు మేదపని రెవిన్యూ యంత్రాంగం కొన్ని సంవత్స రాలనుండి మండల,జిల్లా, స్థాయి అధికారులకు ఎన్నో మార్లు వినతిపత్రాలను సమర్పించిన ఫలితం సూన్యం అని రాజ్యాంగ రచన చేసిన అంబేద్కర్ భవనా నికి స్థలం కరువైందని కబ్జాదారులకు మాత్రం ప్రభుత్వ స్థలాలు కబ్జా చేయు టకు రాచబాటలాగ అధికార యంత్రాంగం వారి కనుసన్నుల్లో పని చేయడం వారి నిరంకుశ పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు గతంలో రాష్ట్ర ఎస్సీ కమిషనర్ కార్యాలయం నుండి అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలని రెవిన్యూ శాఖ అధికారులకు ఉత్తర్వులు ఇచ్చిన కూడా స్థలం చూపడం లో జాప్యం ఎందుకని అన్నారు ఇకనైనా అధికారులు స్పందించి భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, పీలేరు మండల అధ్యక్షులు గుండ్లూరు రవీంద్ర పాల్గొన్నారు

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

చెన్నూరు మేజర్ న్యూస్ : కడప కర్నూలు జాతీయ రహదారి చెన్నూరు విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో బుధవారం తెల్లవారుజాము ఒంటిగంట సమయంలో మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన భూమిరెడ్డి నారాయణరెడ్డి వయస్సు (38) అనే వ్యక్తి గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందారు. కనపర్తి గ్రామానికి చెందిన భూమిరెడ్డి నారాయణరెడ్డి అనే వ్యక్తి బుధవారం తెల్లవారుజామున ఒంటిగంట సమయంలో చెన్నూరు విద్యుత్ సబ్ స్టేషన్( చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రం) సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందాడని పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదంలో బాడీ గుర్తు తెలియని విధంగా నుజ్జు నుజ్జు అయింది. అయితే మృతుని ఎవరైనా హత్య చేసి ప్రమాదంగా చిత్రికరించేందుకు అక్కడ పడి వేశారా లేక నిజంగానే ప్రమాదంలో మృతి చెందడా అనే కోణాల్లో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు కేసులో నిజనిజాలు తెలియాల్సి ఉంది.

# పేద విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసే బూట్లు నేలపాలు

## తమకు తెలియదన్న విద్యాశాఖ అధికారులు,



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల కొరకు యూనిఫారం, పుస్తకాలు, బ్యాగ్, బూట్లు , సాక్స్‌లు, బెల్ట్, మొదలైనవి ఉచితంగా పంపిణీ చేస్తుంది. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వీటన్నింటినీ కలిపి ఒక కిట్‌గా చేసి పాఠశాలల్లో విద్యార్థులకు అందజేస్తారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, నాణ్యమైన కిట్‌లను అందించుటకు దృఢ సంకల్పంతో ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుంది. కానీ బుధవారం ఉదయం కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసే బూట్లు కలిగి ఉన్న పెద్దసంచులు దర్శనమిచ్చాయి. దీనిని గమనించిన పిల్లలు పెద్దలు ఇక ఆలస్యం చేయటం ఎందుకు అని ఎవరెవరికి ఎన్ని జతలు బూట్లు కావాలో అన్ని వారి ఇష్టానుసారంగా తీసుకెళ్లారు. కేవలం 10 నిమిషాల్లో ఆ సంచులను ఖాళీ చేసి బూట్లను తీసుకెళ్లారు. దీని గురించి పోరుమామిళ్ల మండల విద్యాధికారినీ వివరణ కోరగా బూట్లు కలిగి ఉన్న సంచులకు, మాకు ఎలాంటి సంబంధం లేదని, వాటి గురించి తమకు తెలియదని సమాధానం ఇచ్చారు.

# పారిశుద్ధంపై నిర్లక్ష్యం తగదు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: ప్రస్తుత వర్షాలంలో పారిశుద్ధ్యం పై పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండాలని పోరుమామిళ్ల మండలం స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, ఎంపీడీఓ వర ప్రసాద్ రావు, తహసీల్దార్ విజయ లక్ష్మీ పేర్కొన్నారు. బుధవారం పోరుమామిళ్ల లోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వానకాలంలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం , గుంతల్లో నీరు నిల్వలేకుండా చేయడం, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని చెప్పారు. తాగునీరు పైప్ లైన్లు లికేజీలను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వ్యాధులు వ్యాప్తి చెందితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదే విషయమై ప్రతిరోజూ ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని వారు తెలిపారు . ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఇంచార్జీ ఈవో పి ఆర్ డి రాజీవ్ రెడ్డి , ఈఓ వెంకట సుబ్బయ్య, కార్యదర్శులు శ్రీనివాసుల రెడ్డి, ఖాసీంపీరా, నారాయణ బాబు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్ : భావి భారత ప్రధాని, కాంగ్రెస్ మాజీ జాతీయ అధ్యక్షులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు, పిసిసి అధికార ప్రతినిధి విజయ జ్యోతి ఆధ్వర్యంలో, కాశీనాయన మండలం, ఓబులాపురం గ్రామ సమీపంలో ఉన్న వివేకానంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు డా. అన్వర్ కేక్ కట్ చేసి పండ్లు మరియు బిస్కెట్లను పంచి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ భారతదేశానికి, రాబోయే తరాలకు ఆశాజ్యోతి రాహుల్ గాంధీ అని,ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, కేవలం రాహుల్ గాంధీ ద్వారా మాత్రమే భారతదేశ లౌకిక వాదానికి, భారత ప్రజాస్వామ్యనికి, భారత రాజ్యాంగానికి ఎలాంటి ప్రమాదం లేకుండా, భారతదేశం ప్రగతి పథంలో ముందుకు నడుస్తుందని అని అన్నారు. రాబోయే కాలంలో భారతదేశానికి ప్రధానిగా ప్రజలందరూ రాహుల్ గాంధీ ని ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గుర్రప్ప, భాష, ఆసిఫ్, రమణారెడ్డి, వలి తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమం




కడప ఐటి సర్కిల్, మేజర్‌న్యూస్ : పీఎం జన్మాన్ – ప్రైమ్ మినిస్టర్ జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ జిల్లా కడప పట్టణం లోని ఎర్రముక్కపల్లె అర్బన్ హెల్త్ సెంటర్ నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు ఆధ్వర్యంలో సికిల్ సెల్ అనీమియా నిర్మూలన పై అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం నందు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సరస్వతి గారు మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా ఎక్కువగా ట్రైబల్ ఏరియాలలో ఉన్నందు వలన అక్కడ అందరికీ రక్త పరీక్షల ద్వారా కనుగొని తగిన చికిత్స చేయాలని ఈ కార్యక్రమం ప్రారంభించారు అన్నారు. డాక్టర్ నాగరాజు సార్ గారు మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా దోమ ద్వారా కానీ, ఒకరి నుండి ఒకరికి గానీ రాదని, ఇది జన్యు సంబంధ వ్యాధి అని ఈ వ్యాధి చాలా కొద్ది మందిలో మాత్రమే వస్తుందని, ఈ వ్యాధిగ్రస్తులలో ఎర్ర రక్త కణాలు కొడవలి రూపంలో మారి రక్త ప్రసరణ ద్వారా శరీర భాగాలలో ప్రవహించి మంచి రక్త కణాలకు అడ్డుపడి అనేక రకాల వ్యాధులకు గురి అవుతారని, కాబట్టి ఈ వ్యాధులను సకాలంలో రక్త పరీక్షల ద్వారా గుర్తించాలని, గుర్తించిన తర్వాత రక్తము ఎక్కించుట, బోన్ మారో చికిత్స, స్టెమ్ సెల్స్ చికిత్స ద్వారా మాత్రమే నివారించబడుతుందని తెలిపారు. ఈ చికిత్సకు ఎక్కువ ఖర్చు అవుతుంది కాబట్టి ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేస్తారని మరియు వ్యాధిగ్రస్తులకి నెలకు పదివేలు చొప్పున పెన్షన్ కూడా వస్తుందని తెలిపారు. ఈ వ్యాధిని 2047 నాటికి నిర్మూలన చేయాలని మన భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. చికెన్ సెల్ అనిమియా వ్యాధి లక్షణాలైనా రక్త కణాలు తగ్గడం. కళ్ళు పసుపు రంగులోకి మారడం. తీవ్రమైన ఒళ్ళు నొప్పులు కీళ్ల నొప్పులు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. తరచుగా వచ్చే అంటువ్యాధులు. గర్భధారణ సమయంలో సమస్యలు. అవయవ నష్టం జరుగుతుంది తెలిపారు. సికిల్ సెల్ అనీమియా గురించి ప్రతి గ్రామంలోనూ, హెల్త్ క్లినిక్ లోను, పిహెచ్‌సిలోను, అర్బన్ హెల్త్ సెంటర్స్ లోనూ అవగాహన కలిగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వర కుమారు డిఐఓ, డాక్టర్ బాలాంజనేయులు డి.సి. ఆరోగ్యశ్రీ, డాక్టర్ రమేష్ ఆర్‌బిఎస్ కే కోఆర్డినేటర్, డాక్టర్ ఉబేదుల్లా, డాక్టర్ రియాజ్ అహ్మద్, డిస్టిక్ మలేరియా ఆఫీసర్ మనోరమ, డిప్యూటీ డెమో రమణమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ కాలనీలో వెలగని విద్యుత్ లైట్లు

## రాత్రి వేళల్లో ప్రజల తీవ్ర ఇక్కట్లు



జమ్మలమడుగు, మేజర్ న్యూస్ : జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీ పంలో ఉన్న శ్రీరాంనగర్ కాలనీ లో నేతాజీ నగర్, ఎత్తపు వారి కాలనీ తదితర ప్రాంతాల్లో చాలా వీధుల్లో గత కొంతకాలం నుంచి వీధిలైట్లు వెలగడం లేదు. హీరో హెూండా షోరూం పక్క వీధులలో వీధి అంతటికీ కలిపి ఒకే ఒక్క ఎల్ఈడి లైటు కలదు. ఈ లైటు కరెంటు పోలు కింద తప్ప వీధిలో ఎక్కడా వెలుతురు ఉండదు. దీంతో ఈ రహదారిలో రాత్రి పూట వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. రాత్రివేళలో వీధి కుక్కలు స్కూటర్ల పై వెళ్లే వారిని వెంబడిస్తున్నాయని దీనివల్ల ప్రజలు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నామని చెబుతున్నారు. కావున ఇప్పటికైనా వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి శ్రీరాంనగర్ నేతాజీ నగర్ కాలనీలోని అన్ని వీధులలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సికిల్ సెల్ అనిమియా వ్యాధిపై అవగహనా సదస్సు



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మల మడుగు మండల పరిధిలోని మొరగుడి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రములో నందు బుధవారం ప్రజలకు డాక్టర్ దీపిక ఆధ్వర్యంలో సికిల్ సెల్ అనిమియా వ్యాదిపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపిక మాట్లాడుతూ ఈ వ్యాధి వంశ పారపర్యంగా వస్తుందని వీటి లక్షణాలు రక్త కణాల సంఖ్య తగ్గడము, కళ్ళు పసుపు రంగులోకి మారడం, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు కీళ్ళ నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉండడము, అల సట, గర్భదారణ సమయం లో సమస్యలు రావడము, శరీర అవయవాలకు నష్టము కలగ డము వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ వ్యాధి నివారణకు సరియైన కాలంలో గుర్తించడము వలన నయము చేయవచ్చు. సమతుల పౌష్టిక ఆహా రం, ప్రత్యేక టీకాలు వేయించు కోవడము, చికిత్స రోగ నిర్ధారణ అయిన వారికి హైడ్రోక్సీ యూరియా మాత్రలతో పాటు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఇవ్వడము జరుగుతుందన్నారు. అత్యవసరం ఐతే రక్తము ఎక్కించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎమ్ఓ గురుకుమార్, సూపర్వైజర్లు ఓబులేసు, రేణుక, సిహెచ్వోలు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు



# విద్యుత్ వినియోగం పై విద్యార్థులకు అవగాహన

## మండల విద్యాశాఖ అధికారులు



చెన్నూరు మేజర్‌న్యూస్ : విద్యుత్ వినియోగం పై మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం మండల విద్యాశాఖ అధికారులు గంగిరెడ్డి,సునీత లు పాఠశాలను సందర్శించి ఇంధన పొదుపు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ అనవసరంగా గృహం,కార్యాలయాలలో విద్యుత్తును దుర్వినియోగం పరచరాదన్నారు. ఇంటి కిటికీలు తెరవడం ద్వారా సహజంగా గాలి, వెలుతురు అందుతాయని అవి ఆరోగ్యానికి తోడ్పాడతాయన్నారు.అవసరం మేరకే విద్యుత్తును వాడడం చేయాలన్నారు.ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన సోలార్ ఎనర్జీనీ ఎక్కువగా వాడుకోవాలని సూచించారు.అనంతరం మండలానికి 2024-25 సంవత్సరానికి సంబందించిన విద్యార్థుల యూనిఫామ్ ను ఎంఈఓలు గంగిరెడ్డి, సునీత,సీఎంఓ(కమ్యూనిటీ మొబైల్ ఆఫీసర్ )కేశవరెడ్డి,అసిస్టెంట్ కమ్యూనిటీ మొబైల్ ఆఫీసర్ దశరధరామిరెడ్డి యూనిఫామ్ క్వాలిటీని పరిశీలించారు.

# గోపవరం మండల రైతు సమీక్ష, శిక్షణ కార్యక్రమం

### సహాయ వ్యవసాయ అధికారి ఎం.నాగరాజు





గోపవరం మేజర్‌న్యూస్ : బుధవారం బద్వేలు వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో గోపవరం మండల రైతు భరోసా కేంద్ర సహాయకులు, మండల వ్యవసాయ అధికారితో సమీక్షా సమావేశం, శిక్షణా కార్యక్రమము నిర్వచించడం జరిగింది. ఖరీఫ్,24 సీజన్‌లో సంతృప్తి కర వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు ఎల్ల వేళలా అందుబాటులో ఉండి సాంకేతిక సలహాలు అందించాలని. పచ్చిరొట్ట ఎరువులు విత్తనాలు పంపిణి సజావుగా త్వరిత గతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు మొలక శాతం నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాన్నారు. అవసరమైన రసాయనిక ఎరువులు అందు బాటులో ఉంచుకోవాలన్నారు. సీజన్, క్రాప్ కండిషన్ రిపోర్ట్స్ వారానికి ఒక సారి తప్పనిసరిగా సమర్పించాలన్నారు. క్షేత్ర స్థాయిలో రైతుల అవసరాలను గుర్తించడం తోపాటు ఉత్తమ యాజమాన్య పద్ధతులు అవలంబించే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు.పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టంను ఖచ్చి తత్వంతో అమలు చేయాలన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రం లో పబ్లిక్ గ్రీవెన్స్ రిజిష్టర్ తప్పని సరిగా నిర్వహించాలని, రైతులు విత్తనాలు కొనుగోలు సమయం లో బిల్లులు తప్పనిసరిగా పొంది, లేబుల్స్, సంచి పంట కోత పూర్తి అయ్యేవరకు భద్ర పరుచుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయాలి, సిబ్బందితో కలిసి పనిచేయాలని, కిచెన్ గార్డెన్స్ ప్రతి ఇంటికి ఉండేలా చూడాలి వివిధ రకాల క్రాప్ మోడల్, వినూత్న వ్యవసాయ పద్ధతుల అమలు చేయాలన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే అన్ని పథకాలు వర్తింప చేయాలని, అర్హులైన రైతులు పీఎం కిసాన్ నిధులు పొందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి,సూచించారుబ్యాంకర్లుతో సమ న్వయం చేసుకొని పంట రుణాలు మంజూరుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సహాయకులు విజయ్ కుమార్, ఓబయ్య, సతీష్,బాదుల్ల, సుబ్బయ్య,మండల వ్యవసాయ అధికారి జి.రామకృష్ణయ్య, కార్యాలయ సిబ్బంది చంద్రకళ, గైబువల్లి తదితరులు పాల్గోన్నారని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజు తెలిపారు.

# ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు, దోమతెరలు పంపిణి



చెన్నూరు మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సుగాలి కాలనీ,అరుంధతి కాలనీలలో బుధవారం టీడీపీ తెలుగు యువత కడప పార్లమెంట్ కార్యని ర్వాహక కార్యదర్శి ఆవుల పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పుట్టినరోజు వేడుకను పురస్కరిం చుకుని మహిళలు,యువకులు,టీడీపీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.అనంతరం కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత పుత్తా చైతన్య రెడ్డి జరుపుకుంటున్న తొలి పుట్టిన రోజును పురస్కరించుకొని పేదలకు దుప్పట్లు,దోమతెరలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు సుబ్బయ్య,ఓబులేసు,సురేష్ బాబు,స్థానిక యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జనసేన కార్యాలయంలో సంబరాలు




పుల్లంపేట మేజర్‌న్యూస్: కోడూరు నియోజకవర్గం, పుల్లంపేట మం డలం జనసేన పార్టీ కార్యాలయమునందు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా పదవి బాధ్యత్తులు స్వీకరించ్చిన శుభసందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారికి శుభాకాంక్షలు తెలియచేస్తూ కేక్ కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలు వైభ వంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయుకులు వర్ధనగారి ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీ (ఎన్డీఏ కూటమి నాయుకులు), కార్యకర్థులు, అభిమానులు, పెద్ద ఎత్తున యువకులు పాల్గున్నారు. ఈ సందర్భంగా వర్ధన్న గారి ప్రసాద్ మాట్లాడు పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో పయనిస్తుందని ప్రజల సమస్యలన్నిటిని ఆయన పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజర్ అయినా బీజేపీ కిషన్ మోక్ష మాజీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాసులు మరియు బీజేపీ పార్టీ పుల్లంపేట మండల ఉపాధ్యక్షుడు కొండేటి చంగయ్య, బీజేపీ పార్టీ యువ మోక్ష అధ్యుక్షుడు కమలాపురం మనోహర్ రెడ్డి. జనసేన పార్టీ నాయుకులు కొండేటి చంగయ్య, కంబాల వెంకటేశ్వరులు, పసుపులేటి రవి, పసుపులేటి సతీష్, టిక్కా మల్లికార్జున, మమ్ము ఉదయ్, ఈపూరి వాసు, ధర్మరాజుల పవన్ కళ్యాణ్, పసుపులేటి నరేష్ బాబు, పసుపులేటి సుబ్బరాయుడు, ఆలం గోపి మరియు తెలుగు దేశం పార్టీ నాయుకులు కుప్పాలా మల్లికార్జున, దిగజారి చంగల్ రాయుడు మరియు %చీణూ% కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గుని ఈ కార్యక్రమని విజయవంతం చేయడం జరిగినది.

# ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌గా యన్.జయచంద్ర



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలంలోని స్థానిక వేముల లో ఉన్నటువంటి వేముల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ గా యన్.జయచంద్ర నియామకం అయ్యారు.బుదవారం ఆయన వేముల ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన మేనేజర్ చంద్రశేఖర్ గౌడ్ నంద్యాల జిల్లా గోస్పాడు బ్రాంచ్ కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కర్నూలు రీజియన్ పెద్ద తుంబలం బ్రాంచ్ లో పనిచేసే సీనియర్ మేనేజర్ యన్.జయచంద్ర నీ ఇక్కడ కి బదిలీ చేశారు.దానితో ఆయన బుదవారం వేముల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంక్ ఖాతా దారులకు మెరుగైన సేవలు అందిస్తాం అని,మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యం అన్నారు. రైతులకు సకాలంలో క్రాప్ లోన్ లు అందిస్తామన్నారు. వ్యాపారస్తులకు లోను,గోల్డ్ లోన్ లు అందిస్తామని, అలాగే గృహ నిర్మాణాలకు లోన్స్ అందిస్తాం అన్నారు,అంతే కాకుండా రైతు సోదరులకు విరివిగా లోన్ ఇస్తామన్నారు. రైతులకు వ్యవసాయ భూమి పై తక్కువ వడ్డీతో బంగారు రుణాలు అందిస్తామని, అన్ని బ్యాంకుల తో పోల్చుకుంటే బంగారం పై తక్కువ వడ్డీతో ఎక్కువ డబ్బు అందిస్తాం అన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని తమకు సహక రించాలన్నారు.ఆయనకు సిబ్బంది అభినందనలు తెలిపారు. ముందుగా ఆయ న బ్యాంక్ సిబ్బందితో సమావేశం నిర్వహించి బ్యాంక్ వివరాలు తెలుసుకొని సిబ్బందినీ పరిచయం చేసుకున్నారు. కొత్త మేనేజర్‌కి సిబ్బంది నంద కిషోర్, శివ కుమార్, బాబుల్ రెడ్డి,రోహిణి కుమారి సింగ్,మనోహర్, జ్యోతి అభినం దనలు తెలిపారు.

# రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరం

### ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ



పీలేరు మేజర్‌న్యూస్ : ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ గారి 54వ జన్మదిన వేడుకలు పీలేరు నియోజకవర్గం పీలేరు భవిత పాఠశాల నందు ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెలఅమృత్ తేజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పిల్లలకు ప్యాడ్లు, నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అమృత్ తేజ మాటా ్లడుతూ జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో,కాంగ్రెస్ పార్టీ గణనీయంగా పుంజుకుం దని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కూటమికి 240 సీట్లు రావడం హర్షనీ యమన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకొని 300కు పైగా సీట్లు సాధించి,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం తథ్యమని అన్నారు. ఇండియా కూటమి ఇంకొక 30 సీట్లు సాధించి ఉంటే ఈ రాష్ట్రానికి మొట్టమొదటి సంతకం ప్రత్యేక హోదా పైన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, రైతులకు రుణమాఫీ జరిగి ఉండేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గతం కంటే 2024 ఎన్నికల్లో భారీగా పుంజుకుందని ఆంధ్రప్రదేశ్లో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీది అధికారం అని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రిని చేయడమే మా లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడం కోసం ఒక సైనికులాగా పార్టీ కోసం పనిచేస్తామని అన్నారు. రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి కావాలనుకుంటే ఎప్పుడో 2009లో ప్రధానమంత్రి అయ్యి ఉండేవారు అని అన్నారు. ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ప్రేమను స్వేచ్ఛ ను సమానత్వాన్ని ఇవ్వాలనేదే రాహుల్ గాంధీ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్,అఖిల్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలి

### ఉక్కు సాధన ఉద్యమ కేసులు ఎత్తివేయాలి
### సిపిఐ కార్యదర్శి మిడుతూరు ప్రసాద్



జమ్మలమడుగు,మేజర్‌న్యూస్ : లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకా శాలు కల్పించే కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమా వేశంలో సిపిఐ కార్యదర్శి మిడుతూరు ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా ఉన్న కడప జిల్లాలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి శ్రీకారం చుట్టి, గాలి జనార్దన్ రెడ్డికి కట్టబెడితే అవినీతి అక్రమాల ఊబిలో కూరుకుపోయి ఫ్యాక్టరీ నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయి, అనుమ తులు, కేటాయింపులు రద్దు చేయబడ్డాయన్నారు. తరువాత జగన్ మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లో పూర్తి చేస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాల్లో రెండుసార్లు శిలాఫలకాలు వేసి ఎలాంటి నిర్మాణం చేపట్టకపోగా, కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా సాధించలేక పోయారన్నారు. జిల్లా అభివృద్ధి పట్టని జగన్మోహన్ రెడ్డికి అత్యధిక స్థానాల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పిన జిల్లా ప్రజల ఆకాంక్ష కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ప్రస్తుత ప్రభుత్వమైన కృషిచేసి రాయలసీమ పట్ల చిత్తశుద్ధిని నిరూ పించుకోవాలన్నారు. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటులో కీలకమైన చంద్రబాబు సంకల్పిస్తే ఫ్యాక్టరీ నిర్మాణం జరిగే అవకాశం ఉన్నది అన్నారు. గతంలో ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం ఉద్యమంలో పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు

## రాజకీయాల్లో రాటుదేలిన రాహుల్

### ఘనంగా పుట్టినరోజు వేడుకలు



కడప సిటి మేజర్ న్యూస్: నగరం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం యువనేత రాహుల్ గాంధీ 54వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. జూన్ 19, 1970న జన్మించిన రాహుల్ గాంధీ, పార్టీ పై దృష్టి పెట్టి ప్రణాళిక రూపొందించి అనేక ముఖ్యమైన రాజకీయ ప్రయాణాల ద్వారా రాటుదేలి దానిని నడిపించడంలో కీలక పాత్ర పోషించారని ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీకి పోటీ చేసిన అఫ్జల్ ఖాన్ అధ్యక్షత వహించి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తల కు అందించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధికి కృషి చేయడంలో రాహుల్గాంధీ దార్శనికత, అంకితభావం కీలకపాత్ర పోషించాయన్నారు. మొత్తం పార్టీ తరపున, నేను ఆయనకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేస్తున్నానన్నారు రాహుల్ గాంధీ నిలబడిన ఆదర్శాల కోసం నిరంతరం పని చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నానన్నారు. డిజిటల్ యుగంలో, కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భాన్ని జరుపుకోవడానికి సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లను ఉపయోగించుకుంది. హాపీ బర్త్ డే రాహుల్ గాంధీ అనే ప్రత్యేక హ్యాష్ట్యాగ్ ట్విట్టర్లో ట్రెండ్ చేయబడింది, పార్టీ సభ్యులు, మద్దతు దారులు పౌరులు వారి సందేశాలు శుభాకాంక్షలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మైనార్టీ ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ , రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లె విజయభాస్కర్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు ఆనంద్ కుమార్, సమాచారకు చట్టం జిల్లా అధ్యక్షులు మామిల్ల నరసింహులు, మహిళా నాయకురాలు గౌరీ, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శిలాఫలకం పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనార్టీ నాయకులు ఈరోజు ఉదయం రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఉన్న శిలాఫలకం పగల కొట్టిన వారిపై తక్షణమే కేసులు పెట్టి, కఠినమైన చర్యలు తీసుకోని, జైలుకు పంపాలని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నినాదాలు చేసి, అనంతరం కోడూరు టౌన్ సీఐ టీ.బాబు కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఉన్న శిలాఫలకం పగిలిపోవడంతో భారత దేశంలో ఉన్న 140 కోట్ల జనాభా మనోభావాలను దెబ్బతీశారని, పగలగొట్టిన దుండగులను గుర్తించి తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు పెట్టి జైలుకు పంపాలని వారు డిమాండ్ చేశారు, లేనియెడల రాజకీయ పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరని కలుపుకొని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా దశలవారీగా ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ వి రమణ, తుమ్మల సురేష్, దామర్ల సిద్దయ్య, డివి రమణ,వినోద్ కన్నా, మారెళ్ళ రాజేశ్వరి, కౌరెడ్డి సిద్దయ్య, ముజీబ్, పురుషోత్తం, బియ్యాల రమణ, గొంజిపల్లి హరినాథ్ హరిమత్తయ్య,సుధా,తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజెన్‌ల రాయితీలను పునరుద్ధరించాలి

### స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిషోర్



పులివెందుల అర్బన్, మేజర్న్యూస్: సీనియర్ సిటిజెన్ల రాయితీలను పునరుద్ధరించాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిషోర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 60సంవత్సరాలకు పైబడిన వారికి రాయితీలు అందించారన్నారు. ఈ లెక్కన 60ఏళ్ళు పైబడిన వృద్ధులకు అలాగే 55 సంవత్సరాలు పైబడిన మహిళలకు రైల్వే ప్రయాణంలో 50 శాతం రాయితీ వెసులుబాటు కల్పించారన్నారు. దీంతో భారతదేశమంతటా రైలు ప్రయాణంలో 50 శాతం చొప్పున తిరిగే అవకాశం ఉండేది అన్నారు. అలాగే జర్నలిస్టులకు కూడా రైలు ప్రయాణంలో 50 శాతం రాయితీ ఉండేదన్నారు 2019లో కరోనా సమయంలో లాక్ డౌన్ అమలు చేసిన వేల ఈ రాయితీలను బిజెపి కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు రాయితీల పునరుద్ధరణ గురించి కేంద్రం ఏ ఒక్క రోజు కూడా ఆలోచించ లేదన్నారు. ఇలాంటి రాయితీల వల్ల నష్టాల పేరిట సాకు చూపి వెసులుబాటు కల్పించలేమంటూ కేంద్రం తేల్చి చెప్పిందన్నారు. కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారం చేపట్టిందన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్, వికసిత భారత్ పేరిట అడుగులు వేస్తోందన్నారు. ఇలాంటి పరిస్థితులలో మునుపటి రాయితీలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు నిజమైన వికసిత ఆంధ్రప్రదేశ్ లేదా వికసిత భారత్ వర్ధిల్లాలి అంటే కేంద్రం నిలిపి వేసిన రాయితీలను వెంటనే పునరుద్ధరించేందుకు కేంద్రం చొరవ చూపాలని, మేరకు ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కిషోర్ విజ్ఞప్తి చేశారు.

# వీధుల్లో స్విమ్మింగ్ పూల్స్

### వర్షం వస్తే చాలు నరకమే - కాంట్రాక్టర్,అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

### 3 నెలల క్రిందటే సిమెంట్ రోడ్డు ఏర్పాటు - ప్రస్తుతం ప్రజల గ్రహపాటు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్న్యూస్: మీరు ఎక్కడైనా అపార్ట్మెంట్లోనూ లేక పొలాలలోనో ఇంట్లోనూ స్విమ్మింగ్ పూల్స్ చూసుంటారు. కానీ మండల కేంద్రమైన పుల్లంపేటలో వీధుల్లోకి వెళితే స్విమ్మింగ్ పూల్స్ కనిపిస్తాయి. అది నిరంతరం ఉండే స్విమ్మింగ్ పూల్స్ కాదండోయ్, కేవలం వర్షం వస్తే మాత్రం ఆ వీధి వాళ్లకోసం కాంట్రాక్టర్లు, అధికారులు కలిసి ఎంతో ప్రేమతో నిర్లక్ష్యంతో ఏర్పాటుచేసిన స్విమ్మింగ్ పూల్స్. ముందే రోడ్డుపై రోడ్డు వేసి ఏదో పొడిచేస్తామంటూ సిమెంట్ రోడ్డు వేయడమే కాకుండా, ఎటువంటి విధివిధానాలు లేకుండా రోడ్డు వేయడంతో వర్షం వస్తే ఆ వీధిలో వాళ్ళు రోడ్డుపైనే జలకాలాడవచ్చు. మండల కేంద్రమైన పుల్లంపేటలోని నాగలపూరు గట్టు వీధిలో గత మూడు నాలుగు నెలల క్రితం ముందుగా ఉన్న సిమెంట్ రోడ్డుపై మరో సిమెంట్ రోడ్డును ఇక్కడ నాయకులు ఎంతో ప్రేమతో ఏర్పాటు చేశారు. ఆ సమయంలో అధికారంలో ఉన్నది వైఎస్సార్సీపి పార్టీ కాబట్టి, ఆ నాయకులు రోడ్డుని ఎలా వేసుకున్న పట్టించుకునే తీరిక ఓపిక ఆ సమయంలో అధికారులకు లేవు. అయితే ఆ రోడ్డును ఎంత గొప్పగా వేశారంటే చిన్నపాటి వర్షానికి కూడా భారీగా వీధుల్లోనే నీళ్లు నిలిచిపోయి అక్కడ నివసించే ప్రజలు ఇబ్బందులు పడేంతగా. ఆ వీధిలో వర్షం పడితే స్విమ్మింగ్ పూల్ ఉన్నట్లే పరిస్థితి కనిపిస్తుంది. మరి ప్రజల సొత్తుతో రోడ్లు గాని ఇతర నిర్మాణాలకు కానీ చేసేటప్పుడు కనీస ప్రమాణాలు పాటిస్తే ఇలా ప్రజలు ఇబ్బందులు పడే వారు కాదని, మరి రోడ్డు వేసిన మూడు నెలలకే వీధుల్లో భారీగా నీళ్లు నిలిచిపోయి స్విమ్మింగ్ పూల్స్ని దర్శనమిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. మరి అధికార పార్టీ నాయకులకు ఆ సమయంలో మడుగులొత్తిన అధికారులు ఇప్పటికైనా ప్రజల సొమ్ముతో వేసిన రోడ్లను తనిఖీ చేసి వారికి ఇబ్బందులు లేకుండా చేయాలని,



అలా కాకుండా నాసిరకం పనులకు ప్రజల సొమ్మును కట్టబెడితే కాంట్రాక్టర్లు బాగుపడతారేమో కానీ ప్రజలకు మాత్రం ఎటువంటి ఉపయోగం లేదు. మరి వెంటనే అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందిగా ఉన్న రోడ్లపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

సూర్య www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న

సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, ప్రొద్దుటూరు క్రైం, ఖాజీపేట మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు టౌన్, పులివెందుల రూరల్, సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె, వల్లూరు.

అన్నమయ్య జిల్లా - తంబళ్ళపల్లి - పిటిఎం, మదనపల్లె క్రైం, రాజంపేట, పెనగలూరు. గాలివీడు

సంప్రదించాల్సిన నెంబర్లు :

9177345622, 9491490468

# దేశప్రజల మనసు గెలిచిన నాయకుడు రాహుల్ గాంధీ



గుర్రంకొండ, మేజర్ న్యూస్ : దేశప్రజల మనసు గెలిచిన నాయకుడు రాహుల్ గాంధీ అని గుర్రంకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సమీరుద్దీన్ కితాబు నిచ్చారు. బుధవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఇందులో భాగంగా కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సయ్యద్ సమీరుద్దీన్ మాట్లాడుతూ భారతదేశ సమరయోధులు మహాత్మా గాంధీతోపాటు జవహర్ లాల్ నెహ్రూ అహింసా పద్ధతిలో బ్రిటిష్ వారితో పోరాడి స్వాతంత్రం వచ్చిన తర్వాత మన దేశ మొట్టమొదట ప్రధానమంత్రి అయిన జవహర్లాల్ నెహ్రూ వారసత్వాన్ని దేశ భక్తిని బడుగు,బలహీన వర్గాల పట్ల రాజ్యాంగం పట్ల పూర్తి విశ్వాసంతో రక్షకు డిగా రాజీవ్ గాంధీ తనయుడు రాహుల్ గాంధీ పనిచేస్తున్నారన్నారు. దేశం పట్ల తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇందిరా గాంధీ మరియు రాజీవ్ గాంధీ బాటలో నడుస్తూ నాదేశమే నా ఊపిరి,నా ప్రజలే నా ప్రాణమని భావిస్తూ భారతదేశ ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ తపిస్తూ తన సర్వ శ్వం దేశం కోసమేనని దేశ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా రాజకీయా లలో తమ సత్తా చాటుతూ ముందుకు సాగడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమని తెలిపారు. 2024 దేశ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు అంచులు దాకా వచ్చి నిలిచిందన్నారు. దీంతో రాహుల్ గాంధీకి ప్రధాని పదవి తృటిలో చేజారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇదే స్ఫూర్తితో పనిచేసి 2029లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ఎందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్. ఖాదర్ బాషా, నాయకులు జాకీర్, ముహమ్మద్ సమీద్, చోటా, ధనుంజయ, గౌస్, జాఫర్ పాల్గొన్నారు.

# టిడిపి పతాక దిమ్మెకు పునర్నిర్మాణం



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం ఎదుట గతంలో ఎన్టీఆర్ చిత్రపటం తో పాటు పార్టీ పతాక ఆవిష్కరణ దిమ్మె ఉండేది. కొద్దిరోజుల క్రితం మురికి నీటి కాలువ మరమ్మత్తుల కోసం ఎన్టీఆర్ చిత్రపటం తో పాటు టిడిపి పతాక దిమ్మె తొలగించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే అధికారులు కాలువ మరమ్మతులు చేపట్టకపోవడంతో అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో కావాలని ఎన్టీఆర్ చిత్రపటాన్ని తొలగించినట్లు టిడిపి నాయకులు తెలిపారు. రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మహిళా నేత సిద్ధమ్మ ల ఆధ్వర్యంలో పూర్వపు స్థలంలోనే ఎన్టీఆర్ చిత్రపటంతో పాటు పార్టీ దిమ్మె పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బుధవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో పునర్నిర్మాణ పనులు వేగవంతం చేశారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణకు మారుపేరని మా అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కక్ష సాధింపులు ప్రోత్సహించే నాయకుడు కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత గంగరాజు, కాల నారాయణ, సోమశేఖర్, మ్యూజికల్ శివ, గట్టుమీద శంకర్ రెడ్డి, శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుద్ధి మాంద్యం పిల్లలకు అవగాహన కల్పించండి : ఎంఈఓ

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలో నేను బడికి పోతా కార్యక్రమం ద్వారా బుద్ధి మాంద్యం చిన్నారులను గుర్తించడానికి భవిత కేంద్ర నిర్వాహకులు రేఖ, శ్రావణి ల కృషి ప్రశంసనీయమన్నారు. బుధవారం భవిత కేంద్రంలో ఎంఈఓ త్యాగరాజు తో పాటు ఎంఈఓ 2 నాగ సుబ్బరాయుడు, పాఠశాల హెడ్మాస్టర్ సాంబశివాలు మాట్లాడుతూ భవిత కేంద్రాల ద్వారా బుద్ధి మాంద్యం కలిగిన విద్యార్థులలో సత్ఫలితాలు వస్తున్నాయని రాబోయే రోజుల్లో ఈ బుద్ధి మాంద్యం పిల్లలకు పాఠశాల విద్య పై అవగాహన పెంచి వారిలో ఆత్మ ధైర్యం నింపాలని సూచించారు. నేను బడికి పోతా కార్యక్రమం విజయవంతంలో సహకరించిన భవిత కేంద్ర సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులను వారు ప్రశంసలతో ముంచెత్తారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కేర్ టేకర్ రత్న బుద్ధి మాంద్యం పిల్లలు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయ్ హమాలీలకు సత్వరమే జీతాలు చెల్లించాలి




మదనపల్లె,మేజర్ న్యూస్ : జిల్లావ్యాప్తంగా సివిల్ సప్లయ్ పాయింట్లలో ఎగుమతి,దిగుమతి చేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీలకు జీతాలు మొదటి వారంలోనే అందేలా సివిల్ సప్లయ్ శాఖ జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఆ మేరకు హమాలీలకు 19 రోజులు కావస్తున్నా ఇంతవరకు వేతనాలు చెల్లించలేదని అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బుధవారం మదనపల్లి సివిల్ సప్లయ్ పాయింట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ హమాలీలకు వేతనాలు చెల్లించడంలో ప్రతి నెలా ఆలస్యం జరుగుతున్నదని ఎన్నోసార్లు అధికారులకు తెలియజేసిన అధికారులు వేతనాలు చెల్లింపు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వేతనాలు ఆలస్యం కావడంతో హమాలీలు కుటుంబ పోషణ కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సివిల్ సప్లయ్ పాయింట్ల వాచ్ మెన్ లకు సకాలంలో జీతాలు చెల్లించే అధికారులు హమాలీల జీతాలు చెల్లించే విషయంలో అధికారులకు చులకన భావం ఎందుకని ఆయన అధికారులను ప్రశ్నించారు. 2021-2023 అగ్రిమెంట్ పూర్తి అయి ఆరు నెలలు కావస్తున్నా ఇంతవరకు నూతన అగ్రిమెంట్ చేయలేదని తక్షణమే అధికారులు నూతన అగ్రిమెంట్ చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, మురళి, నరసింహులు, అయూబ్, రామాంజనేయులు కుమార్, రఫి, జగదీష్, నజీమ్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు నుండి ప్రభుత్వ కార్యాలయాలను తరలించడానికి ఒప్పుకోం

## రాయలసీమ విద్యావంతుల వేదిక



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రాయలసీమలోని కర్నూలు నగరంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాలను అమరావతికి తరలించడానికి రాయలసీమ విద్యావంతుల వేదిక తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు మహమూద్, వరలక్ష్మి, పద్మ లుతెలిపారు బుధవారం స్థానిక హోమస్పేటలోని సృజన సామాజిక వేదిక కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాయలసీమ ప్రాంతా నికి అభివృద్ధిలో ప్రాధాన్యత ఇస్తారని సీమ ప్రజలంతా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. అందువల్లే ఎన్డీఏ కూటమికి ఈ ఎన్నికల్లో రాయల సీమ నుండి అత్యధిక సీట్లు కట్టబెట్టారన్నారు. కానీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాయలసీమ హక్కులను విస్మరిస్తూ కర్నూల్ నగరంలో ఏర్పాటు చేసిన మానవ హక్కుల కమిషన్ లోకాయుక్త. వక్ఫ్‌బోర్డు. ఎలక్ట్రిసిటీ అథారిటీ. కార్యాల యాలను అమరావతికి తరలించబోతున్నారనారు. ఇది సీమ ప్రజల ఆకాంక్షలపై పిడుగుపాటు లాంటిది అన్నారు. అభివృద్ధి అంటే ఒకే చోట అది అమరావతిలోనే కేంద్రీకరించడం కాదని కూటమి ప్రభుత్వం గుర్తు ఎరగా లన్నారు. అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అహేతుకం గా విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కృష్ణా రివర్ బోర్డు కార్యాలయాన్ని సీమకు తరలించాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో సీమకు ప్రాధాన్యత నివాళులన్నారు. ఇవేవీ చేపట్టకుండా రాయలసీమ హక్కులను కాల రాసే ప్రయత్నాలు సముచితం కాదన్నారు. కేంద్రం అనంతపురానికి కేటాయించిన సంస్థలను గుంటూరుకు తరలించడం ఇక్కడి ప్రజానీకం ఇంకా మరణించి పోలేదన్నారు. అభివృద్ధి కేంద్రీకరణ ప్రాంతాల మధ్య విభేదాలకు దారితీస్తుందని తెలంగాణ అనుభవాలను మర్చిపోవద్దని మరోసారి కోరు తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వ కార్యాలయం తరలింపు ప్రతిపాదనను విరమించుకోవాలని కోరుతున్నామన్నారు .సీమ ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకోవాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాయల సీమ ప్రజాప్రతి నిధులు ఈ తరలింపును వ్యతిరేకంగా ప్రజల పక్షాన నోరు విప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాయలసీమ విద్యార్థి శక్తి కన్వీనర్ హరిత రాయలసీమ మహిళా శక్తి కన్వీనర్ వడ్ల లక్ష్మీదేవి పల్లవోలు రమణ పాల్గొన్నారు.

# వంగలపూడి అనితకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీరామ్, చినబాబు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రిగా బుధవారం వంగలపూడి అనిత బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో అన్న మయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు హోంమంత్రి ఛాంబరులో వంగలపూడి అనితని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా పుష్ప గుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ తనను ఆప్యాయంగా తమ్ముడు అనే పిలిచే వంగలపూడి అనిత హోంశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం శుభపరిణామమణన్నారు. హోంశాఖ మంత్రి పదవికి అనిత వన్నె తీసుకొస్తా రన్నారు. వైకాపా పాలనలో దాడులు, దౌర్జన్యాలు,మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయన్నారు. వంగలపూడి అనిత వీటిపై ఉక్కు పాదం మోపుతారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తారన్నారు. వంగలపూడి అనితకు హోంశాఖ కేటాయించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.

# మలుపులు ప్రమాదాలకు పిలుపులు



వీరబల్లి మేజర్ న్యూస్ : వీరబల్లి మండల పరిధి నుంచి వీరబల్లి ప్రాంతాలకు వెళ్లే పలు చోట్ల మలుపులు ప్రమాదాలకు పిలుపులుగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మలుపులు తీవ్రంగా కనపడడమే కాకుండా ఇరువైపులా పలు రకాల చెట్లు ఏపుగా పెరిగిపోతుండడంతో ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయోనని భయాందోళన చెందాల్సిన అవసరం ఏర్పడిందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .ముఖ్యంగా వీరబల్లి నుంచి రాయచోటి కు వెళ్లే మార్గమధ్యంలో దాదాపు అయిదారు చోట్ల తీవ్రమైన మలుపులు కనిపిస్తున్నాయని, వెళ్లే పలుచోట్ల అత్యంత మలుపులు కనిపిస్తున్నాయని దిగాలు చెందుతున్నారు .గతంలో మలుపులు వద్ద పలు వాహనాలు ఎదురుగా వస్తున్న వాహనాన్ని గుర్తించలేక బోర్లపడి తీవ్ర గాయాలు అయిన సంఘటనలు కూడా లేకపోలేదని వాహనదారులు అంటున్నారు . నిత్యం వందలాది వాహనాలతో పాటు బస్సులు కూడా వెళుతుంటాయని చెబుతున్నారు . అయితే నవంబర్, డిసెంబర్ మాసాలలో కురిసే మంచు ప్రభావం వలన ఎదురుగా వస్తున్న వాహనాన్ని దగ్గరకు వచ్చేం తవరకు గుర్తించలేని పరిస్థితి కూడా ఏర్పడిందని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రమాదకరంగా కనిపిస్తున్న మలుపుల రోడ్డుకి ఇరువైపులా పెరిగిపోతున్న పలు రకాల చెట్లను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహనదారులు కోరుతున్నారు.

# శ్రీ వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

సుండుపల్లి మేజర్ న్యూస్ మండల కేంద్రానికి సమీపంలోని సముద్రం పంచాయతీ దేవదాలమీట్ట వద్ద వీరాంజనేయ స్వామికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుణాల మహోత్సవంలో భాగంగా మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు నేటి ఉదయం నుండి ప్రత్యేక పూజలు హోమాలు ఆకు పూజ మంగళహారతి రేపు ఉదయం నుండి ప్రత్యేక పూజలు భక్తులకు అన్నదానం తీర్థప్రసాదాలు వరబలుట రాత్రికి చాందిని బండ్లు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు.